# నేటి ప్రస్థానం

తెలుగు దిన పత్రిక

APTEL/2013/54506



## రిపోర్టర్స్ కావలెను

నిజాలు నిర్భయంగా రాసే సత్తా ఉండి.. ఎలాంటి భయం.. పక్షపాతం అన్నది లేకుండా ఉన్నది ఉన్నట్లు రాయగలిగే రిపోర్టర్లు కావలెను. మీలో ఈ సత్తా ఉంటే కింది నెంబర్లకు రెజ్యూమె పంపండి.

95150 34555
84979 20544



ఎడిటర్: ఐతగోని రాఘవేంద్ర | శనివారం, 19 ఏప్రిల్ 2025 | సంపుటి: 12 | సంచిక: 37 | పేజీలు: 4 | వెల:10/-




- విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు
- బీసీ బిల్లు ఆమోదం కేంద్రం చేతిలోనే
- బీసీ నేతలు వి.హన్మంతరావు, ఆర్.కృష్ణయ్య
- ఇందిరా పార్క్ వద్ద మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మహాధర్నా.. విజయవంతం

# బీసీ మహా ధర్నా సక్సెస్

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని, బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీసీ సంఘం నేతలు మహా ధర్నా నిర్వహించారు. బీసీ నేతలు వి.హన్మంతరావు, ఆర్. కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బీసీలకు న్యాయపరంగా దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన సదు-పాయాలును వెంటనే కల్పించాలని కోరారు. రాజకీయ పార్టీలు బీసీలను ఇప్పటికీ ఓటు బ్యాంకుగానే వినియోగించుకుంటున్నాయని విమర్శించారు. బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. బీసీ సమాజం మొత్తం కళ్లలో వత్తులు వేసుకుని బీసీ బిల్లు కోసం ఎదురు చూస్తోందన్నారు. ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించిన నరేందర్‌గౌడ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీసీల సమగ్ర అభివృద్ధికి, హక్కుల సాధనకు పోరాటం ఇంకా కొనసాగుతుందని ధర్నాలో పాల్గొన్న వక్తలు స్పష్టం చేశారు. అంతకుముందు మహనీయుల చిత్ర పటాలకు మేకపోతుల నరేందర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రామన్ గౌడ్, బొంగు వెంకటేష్ శ్యామలా లింగమూర్తి, కొండపల్లి రజిత శ్రీహరి గౌడ్, కుకునూరు వాణి తదితరులు పాల్గొన్నారు.


మిగతా 4 లో


# శభాష్ క్రిష్టోఫర్ గౌడ్

### ప్రశంసించిన బీసీ నేతలు

**నేటి ప్రస్థానం, హైదరాబాద్:** ప్రముఖ సామాజిక వేత్త, సంఘ సేవకుడు, బీసీ హక్కుల ఉద్యమకారుడు తొర్రునూరు క్రిష్టోఫర్ గౌడ్‌ను బీసీ నేతలు వి.హన్మంతరావు, ఆర్.కృష్ణయ్య శభాష్ అని మెచ్చుకున్నారు. బీసీ ఉద్యమానికి చేదోడువాదోడు అందించడంతో పాటు సభలు, సమావేశాలను విజయవంతం చేయడంలో క్రిష్టోఫర్‌గౌడ్ ముందుంటారు. బీసీ హక్కుల కోసం నిరంతరం పోరు చేయడంతో పాటు శుక్రవారం ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌లో నిర్వహించిన మహాధర్నాకు వచ్చిన బీసీ నేతలు, కార్యకర్తలకు తన వంతు సాయం అందించారు. ఈ విషయాన్ని బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్‌గౌడ్, మాజీ ఎంపీ వి.హన్మంతరావు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు తెలియజేయగా వారు క్రిష్టోఫర్‌గౌడ్ సేవలను కొనియాడారు. బీసీలకు మరిన్ని సేవలను అందించాలని కోరారు.



## హనుమంతన్నకు పదవి ఇవ్వాలి..

రాష్ట్రపతి ఆమోదం చేసిన రిజర్వేషన్లు కొట్టివేసే అవకాశం ఉండదు. కర్ణాటక, తెలంగాణలో చట్టం చేస్తే కాంగ్రెస్‌కు ప్రజలు దగ్గరయ్యారు. బీజేపీకి కొంత దెబ్బ తగిలింది. తమిళనాడులో అఖిలపక్షం ను ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఏక పక్షం గా చేస్తున్నారు. ఎన్నికల్లో 43మంది ఓసీ ఎమ్మెల్యే లుంటే.. బీసీలు 20శాతం లేరు. అన్ని కులాలకు సవ-ంభాగం ఇవ్వాలని రాహుల్ గాంధీకి చెప్పాను. హనుమంత రావు గారికి ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ ఇవ్వొచ్చు కదా. బీసీ సామాజిక న్యాయం కోసం పోరు చేద్దాం.

\- మాజీ న్యాయమూర్తి , జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ ఈశ్వరయ్య

- కొందరి చేతుల్లో సోషల్ మీడియా దుర్వినియోగం
- నేరాలను పోస్టు చేస్తూ పైశాచిక ఆనందం
- హత్యలు చేస్తూ, దారుణాలకు తెగబడుతూ వీడియోలు
- యూజర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం
- ఇటీవల వరుసగా పెరుగుతున్న ఘటనలు
- విశృంఖలంగా మారుతున్న యువత
- పోలీసులకు చిక్కుతున్న నేరగాళ్లు



# ‘సోషల్’ సైకోలు



ఈ డిజిటల్ యుగంలో మన జీవితంలో సోషల్ మీడియా ఒక భాగమైపోయింది. మానవ సంబంధాలను దగ్గరికి చేర్చే సాధనంగా ఆవిర్భవించిన సోషల్ మీడియా ఎంతో శక్తిమంతమైన ఆయుధంగా మారింది. అయితే, ఇప్పుడది ఆ రూపును క్రమంగా కోల్పోతోంది. నేర ప్రవృత్తి కలిగిన వారు దీనిని విచ్చలవిడిగా ఉపయోగించుకుంటూ ఇతరులను భయభ్రాంతులకు గురిచేసే వేదికగా వాడుకుంటున్నారు. తాము చేసిన నేరాలను అందులో షేర్ చేస్తూ తమను తాము హీరోలుగా భావించుకుంటున్నారు. చివరికి పోలీసులకు చిక్కి కటకటాలు లెక్కపెట్టుకుంటున్నారు. ఇటీవల వరుసగా వెలుగులోకి వస్తున్న ఘటనలే ఇందుకు నిదర్శనం. - హైదరాబాద్, నేటి ప్రస్థానం




వివరాలు 3 పేజీలో..


# భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోదీ






02





# దొంగ ఆన్‌లైన్‌డేటా వ్యవహారంలో చొప్పదండి ఎమ్మెల్యే గుస్సా

## గతంలోనే ఏపీఎంకు ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం చీవాట్లు

## ఇల్లీగల్ ఆన్‌లైన్ డేటా ఎంట్రీపై చొప్పదండి ఎమ్మెల్యే నిలదీత

**మల్యాల, నేటి ప్రస్థానం:** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని మండల సమాఖ్య దొంగ ఆన్‌లైన్ డేటా వ్యవహారంలో తవ్వినకొద్దీ కొత్త విషయాలు బయటికి వస్తున్నాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు.. ఈ ఆన్‌లైన్ డేటా వ్యవహారంపై ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం కూడా గతంలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆన్‌లైన్ డేటా చేయడంపై తన దృష్టికి రావడంతో.. నిబంధనలకు వ్యతిరేకంగా ఆన్‌లైన్ డేటా చేయడం తప్పు అని ఏపీఎం చిన్న రాజయ్యను ఎమ్మెల్యే నిలదీసినట్లు సమాచారం. అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడటం సమంజసం కాదని హెచ్చరించినట్లు తెలిసింది. అయినా, తీరు మారని ఆ అధికారి.. తప్పును కప్పిపుచ్చుకునేందుకు మాజీ ప్రజాప్రతినిధికి సభ్యత్వం కల్పించాలని బల్వంతాపూర్ గ్రామ సంఘంపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఒత్తిడికి తలొగ్గని ఆ గ్రామ సంఘం.. మాజీ ప్రజాప్రతినిధికి సభ్యత్వం కల్పించేదే లేదని తీర్మానం కూడా చేసినట్లు తెలిసింది. ఇక, ఆ మాజీ ప్రజాప్రతినిధి గతంలో బృందావనం ఎస్‌హెచ్‌జీ అనే సంఘంలో అధ్యక్షురాలు అని గత రికార్డుల్లో ఉంది. ఆ సంఘం తరఫున మ్యాచింగ్ గ్రాంట్ కూడా తీసుకొన్నారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. ఉద్దేశపూర్వకంగా ఆ సంఘమే లేకుండా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆరోపణలకు ఊతం కల్పించేలా ప్రస్తుత రికార్డుల్లో ఆ సంఘమే లేకపోవడం గమనార్హం. దీంతో శ్రీరాజరాజేశ్వరి గ్రామైక్య సంఘమే నేరుగా చొరవ తీసుకొని ఆ సంఘంలోని మిగతా సభ్యులను వేరే సంఘాల్లో చేర్పించింది.




# భగవద్గీత, నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించు కున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.



# గ్రూప్- 1 ఫలితాలపై అనుమానాలు






**(నిన్న గ్రూప్- 1 నియామకాలపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో)**

రాష్ట్రంలో గ్రూప్-1 సర్వీసును ఉన్నతమైన ఉద్యోగంగా భావిస్తారు. ఆ సర్వీస్ సాధించాలని నిరుద్యోగుల కల. ఈ క్రమంలో మూడేండ్ల కింద విడుదలైన గ్రూప్ -1నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నోటిఫికేషన్ అనేక అవాంతరాలను ఎదుర్కొని గత అక్టోబర్ లో మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. మెయిన్స్ కు ముందు ప్రిలిమ్స్ సెలక్షన్‌కు జీవో 29ను తీసుకొచ్చారు. సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా పలువురు విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకెళ్లి మెయిన్స్ పరీక్ష నిర్వహించింది. ఇప్పుడు మెయిన్స్ పరీక్ష అనంతరం తుది ఫలితాలు విడుదల చేసింది. ఇక్కడ కూడా గందరగోళ పరిస్థితులను నెలకొన్నాయి. పరీక్ష ఫలితాల్లో దాదాపు 80 నుంచి 90 శాతం ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకే అధిక మార్కులు వచ్చాయి. తెలుగు మీడియం విద్యార్థులలో కేవలం 10 శాతమే సర్వీస్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో భారీ లోటుపాట్లు, తెలుగులో రాసిన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించారని పలువురు విద్యార్థులు ఆరోపిస్తున్నారు. కేవలం రెండు సెంటర్లనే 71 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. మెయిన్స్ రాసిన అభ్యర్థుల సంఖ్యలో కూడా తేడా రావడం జరిగింది. 482.5 మార్కులు వచ్చిన ఒక అభ్యర్థికి రీ కౌంటింగ్ తర్వాత 422.5 వచ్చాయి. ప్రిలిమ్స్ %ఽ% మెయిన్స్ హాల్ టికెట్స్ నంబర్లు ఎందుకు మార్చారని ప్రశ్నిస్తున్నారు. వీటన్నిటిపై హైకోర్టులో కేసులు కూడా వేశారు. ఇది ఇలా ఉండగా టీజీపీఎస్సీ 1:1 సెలెక్షన్ లిస్టు పెట్టి సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం అభ్యర్థులను పిలుస్తుంది. అయితే ఇటీవల కోర్టు ఈ అంశాలపై వాదన విల్లు అనంతరం తుది ఫలితాలపై స్టే విధించడం జరిగింది. దీంతో గ్రూప్-1 పై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద చర్చ మొదలైనది. అంతేకాకుండా ఇందులో భారీ స్కాం కూడా జరిగిందని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మరి దీనంతటిని చూస్తే అసలు గ్రూప్- 1 నియామకంలో పారదర్శకత ఏ మేరకుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు గ్రూప్-1 మెయిన్స్ రాసిన వేలాది మంది విద్యార్థులు నైరాశంలోకి వెళ్లారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించింది. గ్రూప్-1 పరీక్ష నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాథంలోకి పడ్డాయి. ఈ పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో సందేహాలు ఉన్నాయనీ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దు చేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని కూడా అభ్యర్థిస్తున్నారు.

## ఆది నుంచి అనుమానాలు

ప్రిలిమ్స్ లో జీవో29 తీసుకువచ్చి సామాజిక రిజర్వేషన్లున్లకు తూట్లు పొడిచారు. దీంతో ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు కూడా అన్యాయం జరిగింది. ఈ జీవో ప్రభావం తుది ఫలితాలపై పడి సామాజిక వర్గాల వారీగా సెలక్షన్స్ తగ్గిపోయాయి. ఓపెన్ అభ్యర్థులకు అవకాశాలు పెరిగాయి. టాప్ 100లో ఎస్సీ ఎస్టీ సెలక్షన్స్ వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. బీసీలలో కూడా అంతగా లేరు. నాన్ లోకల్ వారికి అవకాశాలు పెరిగాయి. ఇంత ప్రభావాన్ని చూపిన జీవో 29 పై అటు ప్రభుత్వం, ఇటు కోర్టులలో కూడా చర్చకు రాకపోవడం విస్మయం కలిగిస్తుంది. చట్టాలు, శాసనాల రాజ్యాంగ బద్ధతను ప్రశ్నించే కోర్టులు జీవో 29పై చర్చించకపోవడం గమనార్హం. జీవో 29ను రద్దుచేసి పాత జీవో 55 ప్రకారం మెయిన్ సెలక్షన్ లిస్ట్ తీయాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పుడే సామాజిక న్యాయం చేకూరుతుంది. తెలంగాణ ప్రాంతంలో తెలుగు అధికారిక భాషగా ఉంది. దాదాపు 40 శాతం మంది విద్యార్థులు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు తెలుగులో రాసినప్పటికీ.. కేవలం 10 శాతం మాత్రమే విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అధికంగా ఎంపిక కావడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ముఖ్యంగా ఇక్కడ మూల్యాంకనం సరిగ్గా జరిగిందా? జరగలేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం మూడు నెలలోనే 21 వేల మంది విద్యార్థుల పేపర్లు ఎలా దిద్దారు అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. నామమాత్రం రాసిన సగటు ఇంగ్లీష్ మీడియం అభ్యర్థికి వచ్చిన మార్కుల కన్నా ఎంతో విశ్లేషణాత్మకంగా రాసిన తెలుగు మీడియం అభ్యర్థులకు రాకపోవడం విస్మయం కలిగిస్తుంది. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులే తెలుగు మీడియంలో రాస్తుంటారు. వీరికి తీవ్ర అన్యాయం జరిగింది. అంతేకాకుండా ఉర్దూ మీడియంలో రాసిన 9 మంది విద్యార్థుల్లో దాదాపు 6 నుంచి 7 గురు విద్యార్థులకు సర్వీస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని చర్చ. అసలు తెలుగు మీడియంలో మెటీరియల్ లభించడమే గగనంగా మారింది. అలాంటిది ఉర్దూ మీడియంలో ఎలా లభించింది? యూపీఎస్సీ సివిల్ సర్వీస్ మెయిన్స్ లో 50 శాతం మార్కులు దాటడమే కష్టం. అలాంటిది టీజీపీఎస్సీ మూల్యాంకనంలో 60 శాతం మార్కులు దాటడం లోప భూయిష్టమైన మూల్యాంకనానికి నిదర్శనం. మెయిన్స్ పరీక్ష అనేది అభ్యర్థుల జీవితాలను తీర్చిదిద్దేది. అలాంటిది ఇష్టారీతిన జరిగిన మూల్యాంకనంతో మెజార్టీ అభ్యర్థులు నష్టపోయారు. ముఖ్యంగా తెలుగు మీడియం వాళ్లకు తీవ్ర నష్టం జరిగింది. భవిష్యత్తులో తెలుగులో గ్రూప్-1రాయాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి నిరుద్యోగుల పక్షాన నిలబడాలి. అభ్యర్థుల అసహనం చెలరేగితే దాని ప్రభావం ఎలా ఉంటుందో గత ప్రభుత్వం కూడా చూసింది. మూల్యాంకన వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే మెయిన్స్ పరీక్ష విధానంలో మార్పులు తీసుకురావాలి. ముఖ్యంగా ప్రమాణాలతో కూడిన ప్రశ్నలు అడుగుతూ ఆబ్జెక్టివ్ విధానంలో ప్రశ్న పత్రాన్ని తీసుకురావాలి. గ్రూప్- 1పై ఉన్న అనుమానాలు, ఆందోళనలన్నీ తొలగించాలి. అవసరమైతే యూపీఎస్సీ సహాయం తీసుకోవాలి. నియామకాలలో పారదర్శకత ఉన్నప్పుడే అభ్యర్థులకు భవిష్యత్తు నియామకాలపై నమ్మకం కలుగుతుంది.

సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకుడు
7989579428





# కంప్యూటర్ సైన్స్‌లో చెరుకు ప్రభాదేవికి డాక్టరేట్

**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ నుంచి ఐటీ విభాగంలో చెరుకు ప్రభాదేవి డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ వీబీ నరసింహ పర్యవేక్షణలో 'ఐడెంటిటీ అండ్ యాక్సెస్ మేనేజ్మెంట్ ఇన్ పబ్లిక్ క్లౌడ్ ఫ్రేమ్ వర్క్' అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ప్రభాదేవి ఈ ఘనత సాధించారు. తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన చెరుకు ప్రభాదేవిది వ్యవసాయ కుటుంబం. తండ్రి చెరుకు సోమయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ డైరెక్టర్. తల్లి కలమ్మ గృహిణి. ఓయూ నుంచి డాక్టరేట్ సాధించడంపై భర్త దాసరి నారాయణ, సోదరుడు చెరుకు యాకస్వామి, మిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాదేవి మాట్లాడుతూ పీహెచ్‌డీ సాధించేందుకు సహకరించిన గైడ్ ప్రొఫెసర్ వీబీ నరసింహ, హెచ్ఓడీ పీవీ సుధ, ప్రొఫెసర్ శ్యామల, ప్రొఫెసర్ వెంకటదాస్, గురువులు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయి..

## ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్

**నల్లగొండ ప్రతినిధి, నేటి ప్రస్థానం:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నిరంతరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. శుక్రవారం ఎస్ఎల్‌బీసీ, టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాలు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సొరంగ ప్రమాద ప్రదేశంలో %ణ% 2 ప్రాంతంలో పెద్ద పెద్ద బండ రాళ్లను తొలగిస్తున్నామని.. మరోవైపు మట్టి తవ్వకాలు కొనసాగిస్తూ కన్వేయర్ బెల్ట్ ద్వారా టన్నెల్ బయటకు తరలించే ప్రక్రియ నిర్విరామంగా కొనసాగుతున్నదన్నారు. టీబీఎం స్టీల్ భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్లతో కత్తిరిస్తూ, ఆ భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, డీ వాటరింగ్ ప్రక్రియ నిరంతరం చేపడుతున్నామన్నారు. సహాయక బృందాల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సహాయక సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారని,వారికి అవసరమైన సహాయక సామాగ్రిని, వసతులను, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సహాయక బృందాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 'సోషల్' సైకోలు



చిన్న, పెద్ద అందరికీ చేరువైన సోషల్ మీడియా రెండు వైపులా పదునున్న కత్తిలాంటిది. దానిని మనం ఎలా వాడుకుంటున్నామన్నదే ముఖ్యం. ఇది కొందరిలోని ప్రతిభను వెలికి తీస్తుంటే మరికొందరు తమ నేరాలను పంచుకునే అడ్డాగా, తమ పైత్యాన్ని ప్రదర్శించే వేదికగా మలుచుకుంటున్నారు. ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనలు మనిషిలోని రాక్షస ప్రవృత్తిని బయటపెడుతున్నాయి. తాము చేస్తున్న నేరాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న తీరు గగుర్పాటుకు గురిచేస్తోంది. హైదరాబాద్‌లోని కుషాయిగూడలో ఇటీవల ఓ దారుణం జరిగింది. 70 ఏళ్ల వృద్ధురాలిని అత్యంత కిరాతకంగా చంపిన 17 ఏళ్ల బాలుడు ఆమె మృతదేహంపై డ్యాన్స్ చేస్తూ వీడియో తీసుకున్నాడు. ఆపై దానిని బెంగళూరులో తన స్నేహితులకు పంపాడు. అక్కడ ఆ వీడియో వైరల్ కావడంతో హైదరాబాద్‌లో జరిగిన హత్య వెలుగులోకి వచ్చింది. నిందితుడు ప్రస్తుతం కటకటాలు లెక్కపెట్టుకుంటున్నాడు.

- హైదరాబాద్, నేటి ప్రస్థానం



- కొందరి చేతుల్లో సోషల్ మీడియా దుర్వినియోగం
- నేరాలను పోస్టు చేస్తూ పైశాచిక ఆనందం
- హత్యలు చేస్తూ, దారుణాలకు తెగబడుతూ వీడియోలు
- యూజర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్న వైనం
- ఇటీవల వరుసగా పెరుగుతున్న ఘటనలు
- విశృంఖలంగా మారుతున్న యువత
- పోలీసులకు చిక్కుతున్న నేరగాళ్లు



## భర్తను హత్య చేసి ప్రియుడికి వీడియో కాల్




మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో తాజాగా జరిగిందీ ఘటన. 25 ఏళ్ల గోల్డెన్ పాండే అలియాస్ రాహుల్‌ను.. ఆయన 17 ఏళ్ల మైనర్ భార్య, ఆమె ప్రేమికుడి స్నేహితులు కలిసి పగిలిన బీరు సీసాతో 36 సార్లు కసితీరా పొడిచి చంపారు. దీంతో రాహుల్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం తన భర్త మృతదేహాన్నిప్రియుడు యువరాజకు వీడియో కాల్‌లో చూపించింది. ఆ తర్వాత మృతదేహాన్ని సమీపంలోని పొలంలో విసిరేసి అక్కడి నుంచి పరారయ్యా రు. ఇక్కడ ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఆ జంటకు నాలుగు నెలల క్రితమే వివాహమైంది. మైనర్ భార్యతోపాటు ఆమె ప్రియుడు యువరాజు, అతడి ఇద్దరి స్నేహితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఇక సెక్షన్ 304 మిగిలింది




రెండు నెలల క్రితం అంటే ఫిబ్రవరి 24న ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతి నగర్ వద్ద జరిగిన హత్య కేసుల్లో ప్రధాన నిందితులైన గోల్డెన్ కార్తీక్, సిద్ధు, సాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ హత్యకు ముందు ఈ ముగ్గురితోపాటు కొత్తూరి సాయి వర్ధన్, కావలె ఆశిష్, కొచ్చాడే నీలేశ్‌లు ఆ హత్య గురించి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల గురించి కూడా ప్రస్తావించారు... '307 అయిపోయింది'.. 'నా పవర్ 302' అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అంటే ఒక హత్య జరిగింది.. మరో హత్య మిగిలి ఉందని హెచ్చరిక జారీ చేశారు. మరో కేసులో గుడిహత్నూర్ మండలంలో మహంకాళి ఆలయం వద్ద సునీల్ తరుణ్ అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా ముండే వెంకట్, నరేష్ అనే ఇద్దరు యువకులు తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. తల్వార్లతో దిగిన ఫోటోలు ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా ఉండటంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## పోలీసులకు లొంగిపోతూ రీల్స్



కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకేసు నిందితుడు సంతోష్ పోలీసులకు లొంగిపోతూ రీల్స్ చేసుకున్నాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిందితుడు తాపీగా నడుచు కుంటూ తాపీగా పోలీస్ స్టేషన్ ఆవరణలో రీల్స్ చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాలో వికృత చర్యలకు ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి. వారి మానసిక స్థితి ఏంటో చెప్పకనే చెబుతు న్నాయి. నిజానికి సోషల్ మీడియా నిత్య జీవితంలో ఎంతో ప్రయోజనకారి. ప్రపంచంలో ఏ మూల ఏ ఘటన జరిగినా కొన్ని సెకన్లలోనే మనకు సమాచారం అందుతుంది. కుటుంబం, మిత్రులతో సంబంధాలు కొనసాగించేందుకు మంచి వేదికగా నిలుస్తుంది. ఎన్నో విద్యా సంబంధిత విషయాలు, సృజనాత్మక పాఠాలు, ఇంటర్వ్యూలు, ట్యుటోరియల్స్ లభిస్తాయి. చిన్న వ్యాపారాలు కూడా ప్రపంచవ్యాప్తంగా ప్రచారం పొందే అవకాశం ఉంటుంది. మన ప్రతిభను ప్రదర్శించేందుకు, గుర్తింపు పొందేందుకు మంచి అవకాశం కల్పిస్తుంది. డ్యాన్స్, సింగింగ్, ఆర్ట్, కమెడీ వంటివి చూపించి గుర్తింపు పొందవచ్చు.




## దుష్ప్రభావాలు

ఫేక్ న్యూస్, రూమర్లను వేగంగా వైరల్ చేయడానికి సోషల్ మీడియాను ఎక్కువమంది ఉపయోగిస్తున్నారు. గంటల తరబడి స్క్రీన్ ముందే కూర్చోవడంతో వ్యక్తిగత జీవితం మీద ప్రభావం చూపిస్తుంది. వ్యక్తిగత సమాచారం లీక్ కావడం, హ్యాకింగ్, మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇతరులతో పోల్చుకోవడం, వారి "ఫేక్ హ్యాపీనెస్" చూసి మనం అసంతృప్తిగా ఫీలయ్యే ప్రమాదం ఉంది. సోషల్ మీడియాలో చెడు కామెంట్లు, వేధింపులు కూడా కొందరిని మానసికంగా ఇబ్బందికి గురిచేస్తున్నాయి. సోషల్ మీడియా ఒక కత్తి లాంటిది. దాన్ని ఎలా వాడతామన్నదే ఇక్కడ ముఖ్యం. సమర్థంగా వాడితే అది వరం. కానీ శ్రద్ధ లేకుండా వాడితే అది శాపంగా మారుతుంది. మన అవసరాలను బట్టి, పరిమిత సమయంలో మాత్రమే వాడటం వలన మంచి ఫలితాలు పొందవచ్చు. కాబట్టి తస్మాత్ జాగ్రత్త!

## సోషల్ మీడియాలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

సోషల్ మీడియాలో పోస్టుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో ఏది పడితే అది పోస్టు చేసి చట్టం నుంచి తప్పించుకోవచ్చనుకుంటే పొరపాటే. సోషల్ మీడియా పోస్టింగులపై అవగాహన ఉండాలి. వాట్సాప్‌కు సంబంధించి ఏ గ్రూపులోనైనా అభ్యంతరకర అంశం పోస్టు చేసినా, దానికి అడ్మినిస్ట్రేటర్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది. అనుచిత పోస్టులు చేసిన వారిని గ్రూప్ నుంచి తొలగించాలి. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి సోషల్ మీడియా వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. మతాలను కించపరిచేలా, వ్యక్తుల ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులకు దూరంగా ఉండాలి. సమాజంలో ఉద్రిక్తతలు పెంచే, ఘర్షణలు తలెత్తే పోస్టులు చేయకుండా ఉండటమే మేలు. అసత్యపు ప్రచారాలతో కూడిన పోస్టులు షేర్ చేయకూడదు. సోషల్ మీడియాను నియంత్రించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తతతో, అవగాహనతో మసలుకోవాలి.









నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506
హైదరాబాద్
హైదరాబాద్
శనివారం
19.04.2025
4

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

- మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. సనత్ నగర్, మల్కాజ్‌గిరి, దిల్‌సుఖ్‌న గర్, గౌలిపుర, చార్మినార్,నాంపల్లి, సోమాజి గూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.



# సోనియా,రాహుల్ చట్టాలకు అతీతులా?

## నేషనల్ హెరాల్డ్ కేసుపై బండి సంజయ్

**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** భారతదేశ రాజ్యాంగానికి సోనియా, రాహుల్ అతీతులా? చట్టాలు వీరికి ఎందుకు వర్తించకూడదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. డూప్లికేట్ గాంధీ కుటుంబం అంటూ మరోమారు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లను లక్ష్యంగా చేసుకొని ఆయన విమర్శల వర్షం కురిపించారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను దోచుకునేందుకు యంగ్ ఇండియా సంస్థ పేరుతో 50 వేల కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలన్న కుట్రలో ఈ కుటుంబం మునిగిపోయిందని ఆరోపించారు. ఇదంతా యూపీఏ హయాంలోనే బయటపడిందని, నిందితులు అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకున్నారని చెప్పారు. ఇందులో మోదీ, బీజేపీ పాత్ర ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్లో మీకు వాటా ఉందని నమ్మితే, ధర్నా చేయాల్సింది టెన్ జనపథ్ (సోనియా ఇంటి ముందు) అని కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తప్పు చేస్తే ఎవరు అయినా జైలుకెళ్లాల్సిందేనని స్పష్టం చేశారు. తెలంగాణలో వక్ఫ్ ఆస్తులపై జరుగుతున్న రాజకీయాల పట్ల బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఒవైసీ కుటుంబం వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకొని లబ్ధి పొందుతుండగా, పేద ముస్లింలకు ఏ ప్రయోజనం లేదని విమర్శించారు. ఆలయాలు, గురుద్వారా, క్రైస్తవ మత్సకారుల భూములపై కూడా వక్ఫ్ పేరు చెప్పి దోచుకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ చేస్తున్న ఆందోళనకు రేవంత్ ఆర్థికంగా సహకరిస్తున్నారంటూ సంచలన ఆరోపణ చేశారు. ఈ పరిణామాలను అడ్డుకోకపోతే తలెత్తే సమస్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒవైసీ నిర్వహించబోయే సభ కాంగ్రెస్ స్పాన్సర్డ్ ప్రోగ్రామేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఎంఐఎంకు దూరంగా ఉండాలని చెబుతుండగా, వాస్తవంలో కాంగ్రెస్-ఎంఐఎం మధ్య గాఢమైన సహకారం ఉందని అన్నారు. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంఐఎంకు వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ అంతరాత్మను నమ్ముకొని ఓటేయాలని సూచించారు. ఓటింగ్‌కు దూరంగా ఉంటే, హైదరాబాద్ ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# గచ్చిబౌలి భూ అక్రమాలపై విచారణ చేయించండి: కేటీఆర్



**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రధానిగా పర్యావరణంపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సిన సమయమిదని కెటిఆర్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీకి భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు 'ఎక్స్' ద్వారా ప్రధానిని ఆయన కోరారు. కంచ గచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టాలి. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలి. దీనిపై ప్రధాని వ్యాఖ్యలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10వేల కోట్ల ఆర్థిక మోసం. దీనిపై ఇప్పటికే దర్యాప్తు సంస్థలకు ఆధారాలతో సహా తెలిపాం. ఆర్థిక అవకతవకల అంశాన్ని కేంద్ర సాధికార కమిటీ- నిర్ధరించింది. స్వతంత్ర విచారణ చేయాలని సూచించింది. దీనిపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని కేటీఆర్ కోరారు.



## లింగపల్లి రైల్వే స్టేషన్‌లో

# గంజాయి పట్టివేత

**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు.ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు- రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ.6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు. నిన్న (గురువారం) కూడా ఇదే తరహాలో దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న సమయంలో, 12 కిలోల గంజాయితో ఓ వ్యక్తిని పట్టు-కున్నారు. పోలీసుల విచారణలో ఒడిశా రాష్ట్రం భరంపురా నుంచి గంజాయి తరలింపుగా ఈ ఘటనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ సమీరా బిసోయ్‌ను కూడా జీఆర్‌పీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనల నేపథ్యంలో రైల్వే స్టేషన్లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదకర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటు-న్నారు. ప్రతి ప్రయాణికుడు అనుమానాస్పద వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇటు-వంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎలాన్ మస్క్‌తో మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ, నేటి ప్రస్థానం:** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు- మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించానని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు.





# వెల్లువెత్తిన అభినందనలు

## క్రిష్టోఫర్ గౌడ్ సేవలను కొనియాడిన వక్తలు

## బీసీ రిజర్వేషన్ల సాధన ధర్నాలో ఎవరి నోట విన్నా ఆయన పేరే!

సేవే ధ్యేయంగా, సహాయమే లక్ష్యంగా జీవిస్తున్న సంఘసేవకుడు తొలుపునూరి క్రిష్టోఫర్ గౌడ్. అడిగిన వారికి కాదనకుంటా.. చేయి చాచిన వారికి లేదనకుంటా తన దగ్గర ఉన్నది ఇచ్చేయడమే తెలిసిన క్రిష్టోఫర్ గౌడ్ ప్రజల హృదయాల్లో నిలిచిన దయామయుడు. అతని వినయానికి, సేవా తత్పరతకు భిన్నమైన రాజకీయ, సామాజిక వర్గాల నుంచి ప్రశంసలందుకుంటున్నారు. శుక్రవారం ఇందిరాపార్కు వద్ద జరిగిన బీసీ రిజర్వేషన్ల సాధన ధర్నాలో ప్రతి వక్త క్రిష్టోఫర్ గౌడ్ సేవాగుణాన్నిమెచ్చుకున్న వారే. ఇలాంటి మహనీయుల దయాగుణాన్ని, త్యాగశీలతను నేటి సమాజం గుర్తించి, ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదనకుంటా!

### కన్నీటి వెనక కదిలే హృదయమే క్రిష్టోఫర్ గౌడ్

ఎవరూ అడగకముందే సహాయం చేయడం ఒక గొప్ప గుణం. అలాంటి అరుదైన హృదయం కలిగిన వ్యక్తి క్రిష్టోఫర్ గౌడ్. మానవతా విలువలకు నిలువెత్తు ప్రతిరూపంగా, తనకు తెలిసినవారికి మాత్రమే కాదు.. ముక్కూ మొహం తెలియని బాధితులకు కూడా ఆర్థిక సహాయం అందజేస్తూ, నిజమైన సంఘ సేవకుడిగా నిలిస్తారు.

**- మేకపోతుల నరేందర్ గౌడ్, ప్రముఖ బీసీ నాయకుడు**

### సౌమ్యుడు, సహనశీలి..

సహాయానికి ఓ నిబంధన లేకుండా, అవసరమైన వారికి అన్నం పెట్టడం, ఆసుపత్రుల్లో చికిత్స కోసం డబ్బులు అందించడం, విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాల ఫీజులు చెల్లించడం, మానవత్వం గురించే నిత్యం చెప్పే వీరి జీవన విధానం చాలా గొప్పది.

**- దేశగాని నాగరాజు, సీనియర్ జర్నలిస్టు**

### పీడితులకు ఓ ధైర్యం..

ప్రజల జీవితం మెరుగవ్వాలనే తపనతో ఎదురయ్యే ప్రతి పీడిత మనిషికి కొండంత ధైర్యం, సహాయం చేస్తుంటారు. అనామకంగా చేసిన ప్రతి సహాయానికి వెనుక ఉండే ప్రేమ అతని హృదయ విశాలతను సూచిస్తుంది.

**- అల్ల రామకృష్ణ, ప్రముఖ విశ్రాంత ఉద్యోగి**

### ఎందరికో ఆదర్శం..

అడిగింది లేదనకుంటా ఇవ్వడం.. తనకు ఎంత కలిగితే అంతకు రెట్టింపు సమాజహితం కోసం ఖర్చు చేయడం క్రిష్టోఫర్ గౌడ్ గొప్ప లక్షణం. ఇలాంటి మానవమూర్తులు నేటి సమాజానికి అవసరం. ఆయన లక్ష్య బాటలో యువత నడవడం నేర్చుకోవాలి.

**-రామన్ గౌడ్, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు**

# ట్రైన్‌లో లైంగికదాడి యత్నం ఉత్తిదే!

**హైదరాబాద్, నేటి ప్రస్థానం:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో లైంగికదాడి యత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతిపై జరిగినదన్న లైంగికదాడి అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్‌లో నుండి జారిపడిన యువతి, అనంతరం తనపై లైంగికదాడి జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీ టీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటువంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటు-వంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.